


# మారెమ్మ గుడి

సి. వేణు

పొలెద్దుగుండ్లు దాటి, బొమ్మిరాయుడు చెఱువు దాటి, మిన్నాలచ్చిమి కనుమ దాటి సింగారపు జొన్న చేల్లో అడ్డంగాపడి గారమాకులకొండ అందుకొంది గంగు. పచ్చు గుట్టను చుట్టి వంకరగా తిరిగి పరుగెత్తేకొండ వాగు గట్టెక్కి వెనుదిరిగి చూచింది. తను చాలదూరం వచ్చేసింది.

కొండదళిలో వడివడిగా అడుగులు వేసుకుంటూ ముందుకు సాగిపోయింది. అలికిడికి చెట్టుమీద "బెళగువ్వ" (అడవిపావురం) పటపట రెక్కలల్లార్చి పారిపోయింది. ఎండిన గెలుచుబ్బల్ని తొలగదోసుకొంటూ జా[illegible]రి చెట్లలోయలో అడుగుపెట్టింది ఆ పడుచు.

సన్నని జలతారు పట్టుకుచ్చులు వ్రేలాడదీసినట్లు పూగుత్తులు మనోహరంగా పుష్పించి ఉన్నాయి. అడవిమల్లెలు కొల్లలుగా విరబూచి మత్తెక్కిస్తున్నాయి. అడివంతా చిగురాకుల చీర సింగారించుకొని మరులుగొలుపుతూ వుంది.

ఇసకదిబ్బలలో వడబేరి లేటర్లై తీయనైన సెలయేటి నీటియూటలో ఆ పాటలాధర గంగు వంగి చూచుకొని పాపటదీసి పాయలు మలచి జడవేసుకొంది. నీటిలో తల తనువు కొంటున్న సొగసులాడి అడవికోడి పొదల్లోకి పారిపోయింది. గంగు పెళుతూనేవుంది. ఎఱుచీకి ఆమె నలభయ్యవ నంబరు అవిశిపల్లె నగరి చీరను ముడ్డెట్టుకొంది. చినిగిన చీరను కుచ్చెళ్లుపోసి నడుంలో చెక్కుకుంది. మేతకు పోయిన గంగిగోవులు మేస్తూవుంటే వాటి మెసపట్టెడలోని చిరుగంటల గవళిదూరంగా, సుదూరంగా గాలిలో వాలుగా తేలిపోతూ వినిపిస్తూవుంది.

అడివి చిగురుచెట్లలో, మంగచెట్లుమాటున మరుగుపడుతూ, మరుగుపడుతూ దగ్గరకు వచ్చేసింది. అతడు లేగదూడలు మట్టి తినటం మరుగుతోయని "దుసారతీగ"లో "ముకుజంబరాలు" అల్లుతున్నాడు. చేతిగాజుల మంజుల మనోహరనాదము వినిపించనిరీతిగా ఎగదోసి అడుగులో అడుగువేసుకొంటూ సమీపించింది. పాదం క్రిందపడి నలిగిన ఎండుటాకుల సవ్వడికి అతడు తిరిగి చూచాడు. గంగు రాతిపేటు అంచునానుకొని క్రిందికి దిగజారింది. అతడు దిక్కులు పరికించి, పనిలో మునిగిపోయారు.

గంగు మెఱుపు దమక్కులావచ్చి అతని కళ్ళు మూసింది.

"ఒరే! కిష్టిగా వదల్రా" అన్నాడు, అతడు.

"కాదు బావా! నేను" అంటూ ముందుకొచ్చింది ఆమె. ఆ పల్లెపిల్ల ముంగురులు చెదరి నుదురుపై నర్తిస్తున్నాయి.

అతడు లేచి అమాంతం ఆమెను వాటేసుకోబోయాడు. ఆ యువతి పరుగు లంకించుకొంది. అలసిపోయి సెలయేటిఒడ్డున చతికిలపడింది. యువకుడు యెదురుగా కూర్చున్నాడు. గంగు పచ్చిమొదుగాకులు గిల్లి తెచ్చింది. జొన్నరొట్టెలు, ముద్దగావండిన గుత్తివంకాయకూర వడ్డించింది. అతని కళ్లల్లో

మించింది. ముల్లో కోలను ఆకట్టి, ఆకర్షించి శాసించేలాగున్నాయి ఆ చూపులు. ఇలాంటి చూపుల్నే తూపులంటారేమో. అతడు మాగవోయి, ఆరగించి లేచి నీటి యూటలో కడుపార నీరు త్రాగాడు. కొంపగోగుపూలను గంగ జడలో తురిమాడు. ఆమె బుగ్గలు నిగ్గుదేలిన రావిచిగుళ్ళలా ఎరుపెక్కాయి.

ఇనపకడ్డీల్లాగున్న చేతుల్లోకి ఆ చెలిమి కత్తెను లాక్కున్నాడు. "వదులు బావా!" అంటూ గంగు నవ్వసాగింది. గట్టిగా మరింత గట్టిగా నవ్వుతూవుంది.

* * *

"ఒసేయ్! ఏమిశ్చి ఆ నవ్వు నిద్రలో కూడా నవ్వేనా? బుల్లెమ్మా! గంగూ! నువ్వు, నీనవ్వు అవ్వ! ఏమే ఆ మిడిసిపాటు!" అంటూ తట్టి లేపింది వాళ్ళ అమ్మమ్మ.

గంగు తొటాకు చాపమీంచి లేచింది. బిత్తరిచూపులు చూస్తూ ఒళ్ళు విరుచుకొంది. జడలో తడివిమాచి కొండగోగులు లేవందుకు నవ్వుకొంది. చీరలో కొట్టులేదు. కలమంచికల—ఆ పల్లెటూరి పడుచు అధరాలపై చిఱునవ్వు చిత్రంగా నర్తించింది. ఆ మగాడంటే తనకెందు కామోజా! ఏమో 'మల్లు' కాదు కాదు 'మల్లన్న' అంటే తన శరీరంమీద పులకాంకురాలు పుట్టుకొస్తాయి.

అక్షయమైన అడవికెళ్ళ పూగుత్తుల్లాగా ఆ జవరాలి మనసులో ప్రశ్నగుత్తులు పూస్తాయి. బద్ధకంగా లేచి, ఆవులించి పెరట్లోకి పరుగెత్తిపోయింది ఆ పల్లెపడుచు.

మూసినకన్ను తెరవకుండా మూడు రోజులు పట్టిన "ముసురు" తెరపయిచ్చింది. అనూరుసారథి రథచక్రం దిక్చక్రంపై కురికింది. పల్లెకుపల్లె నజ్జునజ్జై బురదమయమై చింతగింజ మునగని అంబలిలా తయారయ్యింది. తూరుపుదిశలో తేటగా పట మెగిరింది.

కొట్టములో పశువుల పలుపు వదలించి "మందబైలు"కు తోలుతున్నారు. కుమ్ముకోవటాలు, కుమ్ముకోవటాలు, అంబా యని పిలుచుకోవటాలు, లేగల కుప్పిగంతులు చితచితలాడే చిత్తడిలో తొక్కిడితో తొణికిసలాడే జీవకళతో ఆ ఉదయం సుప్తావస్థను వీడి కనులు విప్పింది. చారికలు గట్టిన క్షీరధారలను తుడుచుకుంటూ, పాలునిండిన "పిళదుత్త"ల్ని యింటికి తెస్తున్నారు పాలేళ్ళు.

ఇంతలో వూరు గుప్పుమంది. వీధుల్లో పారే నీళ్ళకు ఆనకట్టలు కడుతున్న పాపల్ని తల్లులు కొనరెట్టపట్టి అరుగులపైకి లాక్కొస్తున్నారు. కొబ్బెరచిప్పల్తో వీధిమట్టిలో "కోడిగుడ్డు కొటారిగుడ్డు" అంటూ ఆడుకొంటున్న బుడతలు పారిపోతున్నారు. ఎక్కడివారక్కడ హెచ్చరికల్తో తప్పుకొంటున్నారు!



రెడ్డోళ్ళ అబోతు పగ్గం తెంపుకొంది. ఒకటే కలకలం. అది అరితిప్పి కొడితేచాపి దొరుగదు. కమాయించి, చిక్కా బలిసి కండ పుష్టితో నడయాడే తెల్లని మంచుకొండలా వుంటుంది. గంగడోలు కదిలించి, కాల్గిరి, ఘల్లుమని రంకెపెడితే గుండె సుభేలు మనాలి. అది ఎవర్నీ లక్ష్యపెట్టదు. పోట్ల గొడ్డు. బరితెగించి వీధుల్లో గస్తీ తిరుగుతుంటే దుడ్డుకఱ్ఱలతో అందరూ "తిన్నె" లెక్కి అదలిస్తున్నారు. అది తీవిగా కదలిపోతూవుంటే చాలిన గోపురంలాంటి మూపురం కదుల్తూ వుంది. అది అవతారమెత్తిన పుంభావం. రైతాంగవ్యవస్థకు మూలస్తంభం.

లాగాలు క్రక్కే నిప్పుకొండలాగ బుసలు కొడుతూ మంచినీళ్ళ గుంటవైపు పరుగు దీసింది అబోతు. నీటిబిందెలు చంకకెత్తి ఓయ్యారాన్ని వొలకబోస్తూ లోకాభిరామాయణాలు విమర్శించుకొంటూ వస్తున్న పల్లెపడుచులు దానికి అడ్డుతగిలారు. అది రెచ్చిపోయి నాలుగు పాదాలపై అమాంతంగా లేచి ప్రళయతాండవం చేసింది. చివివరకు లాగి వదిలిన చెంచువాని విల్లమ్ములాగ మల్లన్న వచ్చి వాలాడు. గట్టిగా అదలించాడు. అబోతు మల్లన్నను హేలగా చూచి, మోకాళ్ళపై మండివేసి, భూమిలో కొమ్ములుగుచ్చి, పదునెక్కించుకొని, కాలీరి సవాలుచేసింది.

మల్లన్న పొలికేకలు పెడుతూ ముందు కొస్తున్నాడు. ఆ మొగరాయుళ్ళు కలియ బడతారనుకొన్నారు అంతా. తన్ను లక్ష్య పెట్టక, నిర్లక్ష్యంగా ముందుకొస్తున్న ఆ భీమబలుని కోరమీసం, గుండెనిబ్బరం, అశని పాతాల్లాగున్న అదలింపులు విని అబోతు పొగరు తగ్గింది. అతడు వెన్నంటి, మచ్చిక చేసి, గంగడోలు నిమిరి ఆ నందీశ్వరుణ్ణి కొట్టంలో బంధించాడు.

ఆ ప్రళయాట్టహాసం, ఆ తెగువ శౌర్యాల్ని కుండా చూచింది గంగు. ఉక్కుతీగలా బిగిసిపోయే కండబలం, విలయంలోకూడా చెదరని గుండెబలం, కోరమీసాల జోరు, గిర జాల శిరోజాలు, కండలుతేరి కాంతివంత మైన అంగాలు — యువ్వనప్రాదుర్భావంతో మనిషిని రెచ్చగొట్టే మగసిరిరాయని సురూపం ఆముద్రలు గంగు మనస్సులో చెఱగనిముద్రలా నిలిచిపోయింది. అతడు తన హృదయాధిదేవత.

స్త్రీహృదయంలో మల్లెలు పూయించ టానికి ఒక్క సంఘటన మాత్రమే చాలు. ఆమె హృదయపీఠిపై అతనిదే శాశ్వత స్థానం.

మొంగలాయి కొంగల్లాంటి మైసూరు మైల వన్నె కోడెలు కట్టిన టేకాకులబండి కోడు మీద గుండుదోర్నివట్టు కొట్టుతూవుంది.

# మారెమ్మ గుడి

సుంగు వదలి సొగసుగ కట్టినాడు తలపాగ మల్లన్న.

బంగారుపొన్ను బిగించిన జాటి చబ్బు మంటే కోడెల మెడపట్టెడలోని గంటలు ఘల్లుమని బండెద్దులు పరుగు లంకించు కొంటాయి. ముగుద జానపదకన్నెల మన స్సులు ఝల్లుమంటాయి.

"మల్లన్న బావా!" ఆ పిలుపు గాలిలో తేలిపోతూ లీలగా విన్పించింది. బండి సాగు తూనే వుంది.

"ఓ మల్లూ! నిన్నే". ఈమాటు మల్లన్న పగ్గాలు లాగి బండి ఆపాడు. దూరంగా "వెన్నుపై గువ్వనడిచే" రాగిచేలకు ఆవల ఓయువతి నిలబడివుంది. ఆమె చేయివిసరి సైగ చేసింది.

ఆ యువకుని హృదయం రెపరెప లాడింది. ఎఱకలు కట్టుకొని ఎగిరిపోయింది. నొగలకు పగ్గాలు బిగించి పరుగత్తి పడుచు దగ్గరకు వచ్చాడు మల్లన్న. ఆ అమ్మాయి "గంగు".

"ఏమే పిల్లా! పిలిచావా?"

"పిలిచాను. పిలిచాను వినపళ్ళా?"

"ఏం ఎందుకేంటి?"

"ఈ గడ్డిమోపు తలపై పెట్టు."

మల్లు గంగును పొరజూచాడు. నడుములో కొడవలి చెక్కింది. పైటచెరగు సన్నని నడుంచుట్టూ బిగించింది. బడలినా వాడని, సువాసనలు వీడని పూగుత్తిలాగుంది ఆ యువతి ముఖము.

ఇల్లు తగులబడిపోతూ ఉండగా బయట కూర్చుని నెత్తి నోరూ బాదుకొంటున్నది భార్య. భర్త పరుగు పరుగున ఆమెదగ్గరికి వచ్చి—

"ఏమే, సగం కాల్చి పెట్టిన చుట్టముక్క ఎక్కడన్నా కన బడిందా" అని ఆమెను అడిగాడు.

—మైనూరి నీలకంఠం
(మాచాను)

మల్లు పెదవిపై ఇంద్రచాపంలా నవ్వు విరి సింది. గంగు సిగ్గుతో పెండ్లిపడుచులా తల వంచింది. అతడు నాలుకతో పెదవులు తడుపుకొన్నాడు. ఆమె గుక్కిళ్ళు మ్రింగింది.

బరువైన గడ్డిమోపు తలపై ఉంచేటపుడు ఆ యువతి నడుం జవ్వాడింది. ఇద్దరూ తడ బడినారు. శరీరాలు పెనవేసుకపోయినాయి. వారి నవ్వులకు పిచ్చుకలు రచ్చజేస్తూ పచ్చని చేలల్లో ఉవ్వెత్తుగా ఎగిసిపోయినాయి. వారి మనసుల్లో మల్లెలు తూరుపెత్తాయి. హృద యాలు రాగరంజితాలయ్యాయి.

వంశానుసరణిగ గ్రామమునసబుగా పని చేసేవారిని రెడ్లంటారు. పెద్ద భూకామందు గ్రామవ్యవహారాలు పరిష్కరిస్తుంటే రెడ్డం టారు. అసలు రెడ్ల వంగడం కూడా కావచ్చు. ఈ మూడు యోగ్యతలుగల వ్యక్తి ధర్మరెడ్డి. పెద్దయినప్పెట్టెలాంటి రాతి మిద్దె. దానిచుట్టు పగడసాల లాంటి పెంకుల పసువులశాలలు. వసారాలో కొల్లం నింపిన మేదరి గాదెలవరుసలు. ఇంటిముందు ధాన్యం పాతరలు. వంటగది ముందు కుదురుపై పది లంగా పెటిన మజ్జిగకుండలో నల్లగా జిడ్డు వోడుతూవుంది.

సర్కసులోని మోటారు బైసికిళ్ళలా పరుగులు తీసే తువ్వాయిలు, మూలకొట్టంలో అబోతు. వ్రేలాడదీసిన ఎండు మిరపకాయల గోతాములు పెరటిలో చేదబావి వద్ద "ఆకరటి"కుటుంబం, దాపునచిన్నతిప్పల్లాంటి గడ్డివాములు, నాలుగు తరాలుగా విడిపోని సమష్టి కుటుంబం. స్థూలంగా ధర్మారెడ్డి గృహావర్ణన యింత మాత్రమే.

ఆ యింటి పాలేరే మల్లన్న. బరితెగించి సాహస కార్యాలను తలపెట్టే ఆయువకుణ్ణి "మల్లు" అంటారు. మల్లు పాలేరుమాత్రమే కాదు. ఆయింట్లో వొకడు. గొడ్డుపోతును తేరం చెప్పేవాడు. పాడిపసువుల పాటుడు రోగానికి మందూ మాకు ఇచ్చే ధన్వంతరి. అదు సెరిగి, పదునరసి పైరుపెట్టే రైతు. ఊర్పిళ్ళ నాడు కూలీల నదలించి పనులు చేయించే మేస్త్రీ. ఎడ్లపందేల్లో సవాలుచేసే మొగ రాయుడు. గ్రామకక్షల్లో రెడ్డిగారి శత్రువు లకు గుండెల్లో ముల్లు మల్లు.

కల్లంలో చిల్లరడబ్బులు వేసి నడుంకు కట్టేవాడు. నాట్లకు వచ్చే యువతుల్ని చూచి మోచేత్తో కల్లంపై తట్టాడంటే రూపాయలు ఘల్లనేవి. ముద్దరాంధ్ర మూగహృదయాలు జలదరించేవి. అలాంటి రసికుడు మల్లు మనస్సులో గంగు స్థానం యేర్పరచుకొంది. గాజుల గల గలలు విన్పిస్తే గంగు తన్ను పెన్నాడుతుందని భావించి తిరిగి చూస్తాడు మల్లు.

భూకామందు రెడ్డి కుమారుడు పట్నంలో

పై చదువులు చెలిగిస్తున్నాడు. పరీక్షలు తప్పటం అతనికి అలవాటైపోయింది. ఈ సర్యాయం కూడా తప్పాడు. రెడ్డికి కోపం వచ్చేసింది. కరణంతో అన్నాడు కరగా—

"పట్నంలో ఆ బడుద్ధాయికి ఎఱ్ఱని ఏగాని కూడా పంపను" అని. అంతే వాగం తిరక్కముందే "రాకెట్"లాగు దూసుకొని వచ్చాడు సుపుత్రుడు రాఘవులు.

"అబ్బే! యికపై నీకు డబ్బులు పంపను. నీవు నా బరాగా తయారవుతున్నావు. ఆ పరీక్ష యేదో యిక్కడున్నండే గదివి వ్రాయి. నా సగూర్యవా పైనచదువు. లేకుంటే బచ్చన కొండల బంజరుభూమి నీవే సాగుచేయాలి" అన్నాడు గట్టిగా, మెత్తగా.

అంతే అది సుగ్రీవాజ్ఞ. కిచిడి సంబా చెదల్లాంటి సన్నబియ్యపు అన్నం, గడ్డ పెరుగు వెండికంచంలో వడ్డించి ఏడుమారిన జీడి మామిడి వూరగాయముక్క పెట్టి ఆరగించమంటే రాఘవులుకు డోకువచ్చేది పాపం. అతనికి కత్తిలేని యీతగింజల, చింతగింజలు కాఫీసాయం కావాలి. సిగరెట్లతో పొగల మేఘాలు నిర్మించాలి. ఇంటి వంటకాలు అతనికి వంటబట్టవు. మనవాగి పొగాగింట పుల్లగూర గురించి కాని చెప్పడు?

ఇలువచేసిన తెల్లని పాముకుబుసంలాంటి మల్లు పంచకట్టి, బొమ్మల స్లీకు ధరించి, ముఖానికి పౌడరు దట్టంగా పట్టించి, భూతద్దాల్లాంటి కళ్ళద్దాలు తగిలించి "పుస్తకం హస్తభూషణమ్మ"ని ఒక యింగ్లీషు "అపరాధ పరిశోధక" నవల (అతని దృష్టిలో నవలా పఠనంకూడా పరీక్షలో భాగమే) హస్తము కీలించి షికారుకు బయలుదేరేవాడు. మిఠాయి అంగడిని పల్లెటూరి అమాయికులు చూచినట్లు, అమ్మాయిల్ని రెప్పవేయకుండా చూసాడు. కోతలకు, కలుపుతీతలకు వెళ్ళే పడుచుల్ని వెన్నాడే వాడు.

చదువు అతనిలో సభ్యతను, సంస్కారాన్ని కలిగించలేకపోయింది. చదువును చాకలికి వేసేశాడు. తాడువదలిన బొంగరం లాగా తయారయ్యాడు. అతను మబ్బువదలిన రొండ.

ఒకనాడు పచ్చికసవు మోపు పాడియావులముందు వేసి వెనుదిరిగి పోతుంటగా, తనవైపు వోరకన్ను విసిరి వెళుతుండే ఒయ్యారిభామ గంగు అతని కళ్ళల్లో పడింది. జానపదాల ముగ్ధమోహనరసాధిదేవతలాగున్న గంగు అతని గుండెలు దోచేసింది. చిచ్చు రగిల్చేసింది.

నీరవేటికి యసలెచ్చి, పదును సుధనుపోసి యీ పుత్తడిబొమ్మను పద్మభవుడు చేశాడేమో అని ప్రబంధాల తెలివిని వొలికించాడు.

పిల్లతెమ్మెరకు ఫాలమున నర్తించే శిరోజాలు, పయ్యెదలో బిగించిన ఉరోజాలు, ఎవరో అజ్ఞాత శిల్పి ఎఱ్ఱని కావురాయిని రక్తిమతో పెదలిగా మలచి ప్రాణంపోసినట్లున్న గంగు రాఘవులు గుండెపై కుంపటి రగిలించింది.

"గంగు". నాన్ సెన్సు ఏం పేరు! "గంధ" అంటే ఎంత బాగుండేది. జలజ, వనజ, ప్రేమ, మనోరమ ఈ పేర్లు పెట్టుకొంటే యెంత సొబగుగా వుండేది అంటూ "గంగూ" నామస్మరణతో దినాలు యుగాలుగా గడుపుతున్నాడు.

"పాపం వానిమీద చిలుక తేజీరౌతు చిగురాకుబాకు దూశాడు" అంటారు అతని మిత్రుడు సోమసుందర్. అతను భావకవిలే. అప్పుడప్పుడూ తన వదన పద్యాల బృహత్కావ్యంలోనుండి మచ్చుకు కొన్ని గానంచేసి విన్పిస్తూ వుంటాడు.

తాడుతెగిన గాలిపటంలా పల్లెంతా తిరుగుతుంటాడు రాఘవులు. ఒక ప్రణాళికను రూపొందించుకొన్నాడు. తమ భూముల్ని సాగుచేసే కౌలుదారు "రంగయ్య" కూతుర్ని తనదాన్నిగా చేసుకొనటమే ప్రణాళికా గమనధ్యేయము. ఆ లక్ష్యసాధనకై నిరీక్షిస్తున్నాడు.

ఒకనాడు మల్లన్న బలే హుషారుగా వున్నాడు. రాత్రి కంచంముందు కూర్చుంటే అన్నం రుచించినది కాదు. త్వరగా లేచాడు. పొగాకు మొట్టను వెలిగించి గట్టిగ ఒక్క దమ్ములాగాడు. ఆబోతుకు సజ్జదంటువేసి తినిగాడు. భూకామందు పొన్నకఱ్ఱ కౌలుపు రాళ్ళపై తాటించుకొంటూ వస్తున్నాడు, ఆ మసకచీకట్లో.

"మల్లన్నా!" అన్నాడు. ముల్లు చుట్ట ఆర్పి "వస్తున్నా! బాబుగారూ!" అని తొందరగా చుట్ట ఆర్పి సమీపించాడు.

"ఒరేయ్! మాట" అని సమీపించాడు. కంఠం అదురుతూ వుంది. ఆవేశంతో శరీరం కంపించిపోతూ ఉంది రెడ్డికి.

"దుమ్మగూడెంవాళ్లు రాత్రికి మన ధాన్యం పుర్లకు అగ్గి పెడతారని తెలిసింది. నారిగాడు కబురు తెచ్చాడు" అని చెబుతున్నాడు. మల్లన్నకు అరికాలిమంట నెత్తికెక్కింది.

"మాలింట్లో తుపాకి తీసుకో, బాణాకఱ్ఱ, బల్లెం తయారుగా వుంచుకో. సాయానికి బసవణ్ణి, మునిగాణ్ణి తీసుకెళ్ళు. మానినీ ఆ ప్రాంతంలో మనిలాడా కాకిని కాల్చినట్లు పేల్చేయి. నీ ప్రాణానికి నా ప్రాణం బయలు దేరు."

మాట పూర్తికాకముందే మల్లన్న ఇంట్లో ప్రవేశించాడు. శత్రునిర్వరధ్వంసానికి సురకత్తి వాలంబు, శూలంబు చక్రంబు కరవాల చేకత్తి ఖడ్గంబు పేరైన మొలబాకు జముదాళి పిడియంబుతో బయలుదేరిన వీరభద్రుడిలా బయలుదేరాడు.

పుంత మార్గం వదలి కందిచేల గట్లపై నడచిపోయాడు. బసవన్న, మునయ్య, మల్లయ్య


## సినిమానటులు

మీరూ సినీతారలు గాచేరి, నెలకు నుంచి ఆదాయం పొందవలెనన్నచో నేడే మాకు వ్రాయండి. ఈ తిరుగు త్తరాలు ఇంగ్లీషు లేక హిందీలో వ్రాయవలెను.

BOMBAY FILM SERVICE
(A.M.W.)PHAGWARA(N.)R

డాక్టరుగా వుండండి!

ఇంటివద్దనున్న పన్నువుపోస్టల్ ట్యూషన్ ద్వారా ప్రభుత్వ రిజిస్టర్డు కాలేజినుండి డిప్లొమా పొందగలరు. ఉచిత ప్రాస్పెక్టస్ నకు వ్రాయండి.

INDIAN HOMOEOPATHIC
C LLEGE.
(A.M.W) Jullundur City.




## నారసింహ లేహ్యం

బంగారుతో చేరినది. సంహా నిక్కాళ్ళ, నిస్సత్తువ వస్త్రోతా హరిం బలము రక్తవృద్ధిశల్లిమను 20 డబ్బిరు.3-8-0. పోస్టేజి రు.1-1-
పి. పి. పి. అండ్ కంపెని ఆయుర్వేద నహారాం
పెరిదేవి (PO) నెల్లూరుజిల్లా.

శరీర లావణ్యానికి
సౌరభ్యానికి

వసంత్
జాస్మిన్
సబ్బు




వసంత్ సోప్
వర్క్సు లిమిటెడ్
VZ-774TG వసంత్ నగర్ • మదరాసు

## RATNAM'S N-OIL

అంగనరములు బలహీనతిచెంది, చిన్నదినవో తిరిగి యథాప్రకారం అయి పూర్ణసౌఖ్య మనుభవించుటకు 50 సం॥ ప్రఖ్యాతి గలది. 1 సీసా రూ. 10 లు వి. పి. 1-4-0 కావలసినవారు ముందుగా 1.4.0 పంపేది. ఇంగులో స్పెషల్ రకం అర్డంటుగునునకు రూ. 25-0-0 లు.

డాక్టర్. రత్నం సన్స్, (Estd 1904) మలక పేటబిల్డింగ్స్, ఆజంపూరాగూడ్స్ వద్ద, హైదరాబాద్-24 (ఆంధ్రప్రదేశ్)

మార్గాన్ని అనుసరించారు.

తన యజమాని పలుకు వేదవాక్యంగా, శిలాశాసనంగా భావించి ఆచరించటం మల్లన్నలో ఉన్న ప్రత్యేకత.

మంత్రగాని మనశ్శక్తికి బోరగిలబడిన నాగులాగ వంకరలు తిరిగి పారే మొగిలి పొదలవాగు దాటి కొండపేటు చేరుకొన్నాడు మల్లు. మసకచీకట్లో కళ్ళంలో ధాన్యపు ప్రోగులు అస్పష్టంగా కనిపిస్తూ వున్నాయి. అక్కడికి

## మారెమ్మ గుడి

రెండు మైళ్ళ దూరంలో వుంది దుమ్ముగూడెం. పంచాయితీ ఎన్నికల కారణంగా పెద్ద దొమ్మి జరిగింది. తుపాకులు, బాకులు, బల్లేలు స్వేచ్ఛగా వుపయోగించారు. కోర్టుల్లో కట్టలు కట్టలుగ కేసులు మూలుగుతున్నాయి.

పంచాయతీ వ్యవస్థకు పునాదులు పరచిన భారతదేశపు జానపదాల దౌర్భాగ్యస్థితి నేడిలావుంది. చెఱుకుతోటలకు నిప్పుపెట్టటం, పండివొరిగిన వరిపంటను పొలాల్లో రాలగొట్టివేయటం, అరటిచెట్లను తెగనరకటం మొదలైన అత్యాచారాలు జరుగుతూవుంటాయి.

కల్లంలో కాలుపెట్టగానే మల్లుమనస్సు "చివ్వు"మంది. అరెరే గంగును "మారెమ్మ"




ఇది Stanes

స్టేన్సు స్వచ్ఛమైన కాఫీ, నరసమైనకాఫీ
మీ రుచికి తగినట్లు ప్రత్యేకంగా తయారైనది.
స్టేన్సు స్వచ్ఛమైన కాఫీ-కోరి త్రాగే కాఫీ
హోటళ్లు, రెస్టారెంట్లు యెన్నుకొనే కాఫీ.
మీరుకూడా దీనినే కోరితీసుకోండి.




Stanes

స్వచ్ఛమైన కాఫీ

ది యునైటెడ్ కాఫీ సప్లయి కో-లిమిటెడ్, కోయంబత్తూర్.

గుడిదగ్గరకు రమ్మన్నాడు. అది కచ్చితంగా వచ్చి యెదురు చూస్తూవుంటుంది. ఆవేశంలో మర్చిపోయాడు. అతనిహృదయంలో వగల పొగలు రగులుకొన్నాయి. కాని తన విధ్యుక్త ధర్మాన్ని విస్మరించటం అధర్మం. తన స్వేదంతో తడిసి రూపుదాల్చిన ధాన్యపు పురులు అగ్ని కాహుతి కావటమా? అసంభవం అని యోచించాడు. మనస్సు రెక్కలు మొలచి నభోమార్గంలో విశృంఖలవిహారం చేస్తూవుంది. వెళ్లిపోదామా?—వద్దు—పోతే యేం?—పోరాదు. న్యాయంకాదు.

మనస్సులో భీషణమైన పోరాటంసాగి చల్లారింది. నిట్టూర్చాడు. మంచంపై కూర్చున్నాడు. అది కీచుమని మూలిగింది. తోడుగా వచ్చినవారు నిద్రాముద్రితులైనారు.

గాలి చెట్లలోనుండివీస్తుంటే అసహ్యంగా ఏదో మూలుగులా రొద వినిపిస్తోంది. అమెజాన్ అరణ్యంలాగా దట్టంగా, దట్టంగా చెటాళం చెఱకు పెరిగివుంది. తీవ్రమైనగాలికి వాలిపోకుండా జడయల్లిక వేసి తను పైదండెం కట్టేస్తున్నాడు ఉదయం. కూలీల కనుగప్పి జొన్న చేని "గనిమ"పై కెళ్ళాడు. చాల రోజులుగా అతని కన్నుల్లో గంగు మెదులుతూవుంది. అతని ఉల్లంలో ఇల్లుకట్టుకొంది.

గంగు ఆమార్గంలో పొలమెళ్ళాలి. పొంచి కూచున్నాడు. మరుగులోనుండి ముందుకొచ్చి ఆ పడుచుచేయి పట్టుకొన్నాడు. ఆమె లాగేసింది. పచ్చని గాజులు పగిలి నేలపాలైనాయి. రక్తం వచ్చగా చేతికి తగిలింది. బెదురుతున్న ఆమెగుండెలలో తుపాను హోరు, సాగరతరంగఘోష వినిపిస్తుంది. చెమట బిందువుల్ని తుడుచుకొంది. ఫాలమునందున్న సింధూరతిలకము గాఢిగప్లుతిలో దాగి, చెరగి, కళ తరిగిపోయింది.

ఇద్దరూ కొస్త సేపు పెదవి కదపలేదు. అతడే అన్నాడు.

"గంగూ! రాత్రి......"

"రాత్రికి, ఏంటే?"

"గ్రామం మాటుమణగినతర్వాత మా రెమ్మ గుడిదగ్గరకు..."

"రమ్మంటున్నావా బావా! అమ్మో గట్టెముగాడివే. పెండ్లి కాని పడుచును రాత్రిలో రమ్మంటావు. పెద్దయ్యకు (నారాం రెడ్డికి) చెబతా వుండు" అని దబాయించింది.

అతడు కోపంగా చూచాడు.

"నేను రాలేను. నాకు భయం. నాన్నకు తెలిసే..."

"తెలిసేకదా? తెలియనీ తొందరగా పెళ్లి చేసేస్తారు."

"మా రెమ్మసాక్షిగా, ఈ పంట పొలం సాక్షిగా నువ్వే నా పెళ్ళాము. రాకపోయావా నామీదవొట్టు. పిల్లలకోడి నడినెత్తిమీదికొస్తే నేనక్కడ కొస్తాను. జాగర."

గంగు తలూపింది బెరుగ్గా.

"నేనున్నానుగా భయమెందుకే!" అని దగ్గరగా జరిగి ఒద్దికగా గంగును ముద్దు పెట్టుకో దలిచాడు.

ఉలిక్కిపడి "అదుగో ధూకాముండు" అంది గంగు. అతడు వదలివేశాడు. గంగు నవ్వింది. అతడు నవ్వలేక నవ్వాడు.

జొన్నకఱ్ఱలు కదిలాయి. అలికిడికి పిట్టలు ఎగిరాయి. ఏదో పొట్టినక్క పోతుందని అనుకొన్నా, ఇప్పటికీ తన మనసులో సందేహం ముల్లులా బాధిస్తూవుంది.

ఆ నవ్వు యింకా వినిపిస్తూనే వుంది. జొన్నకఱ్ఱలు కదుల్తూ, పిట్టలు ఎగుర్తూ కనిపిస్తూనేవున్నాయి. ఉదయం జరిగిపోయిన విషయాలు మనఃఫలకంపై సాగిపోతున్నాయి. కళ్ళానికావల పచ్చికలో కుత్తని పాదాలు, చీకటిదయ్యాలులా సాగివస్తున్నాయి. అతడు తిరిగిచూచాడు. కళ్ళం చివర కట్టిన "దిష్టిబొమ్మ" సినిమాలో నాట్యంలా కదులుతూవుంది. ఒట్టి భ్రమ.

మధురమైన నిదురలో ప్రకృతి సుప్తావస్థలో నున్నది. కాని మల్లు మనస్సు మేలుకొన్నది. అంతులేని ఆలోచనలు పెట్టుకొని, కట్టకట్టుకొని వస్తున్నాయి.

జారితప్పిన పొట్టినక్క కళ్ళానికి అడ్డంపడి పారిపోయింది.

తను గంగును కలుసుకోమని చెప్పటం తప్పు. అది వస్తుంది. తాను లేకుండటం చూసి విసుక్కుంటూ యింటిదారి పడుతుంది. తాను చాల ఆత్రపడిపోయాడు.

మరల ఆలోచనలు వచ్చాయి. ఒకనాడు మబ్బుమాటున గంగుకోసం వాళ్ళింటికి వెళ్ళాడు. రెడ్డిగారు అక్కడ వున్నాడు. మాటలన్నీ ముగిసినట్లుంది.

"వచ్చేనెల్లో మంచి ముహూర్తాలున్నాయి. పెండ్లి జరిపించేస్తాం. మల్లన్నకు రెండెకరాలపుంజ, మూడెకరాలనంజ భూమి వ్రాసిరతర్వాతనే నీకూతుర్ని తీసుకుంటాంలే, రేపే రిజిస్ట్రేషను, పట్నంపోవాలి. నీకు సమ్మతమేకద రంగయ్యా!"

"పెద్దవారు. మీమాట కాదంటానా!" అన్నాడు రంగయ్య. మల్లుహృదయం ఆనందాతిరేకంతో పరవళ్లు త్రొక్కింది. ఆ విషయం చెప్పటానికే గంగును తను రమ్మంది.

నిదరకంటె మధురమైన సుఖం మరేదీ లేదు. ఈ లోకంలో ఎదురుపడే బాధల్ని కొస్త మరచి నెమ్మదిగా జోకొట్టేమాతృమూర్తి నిద్ర. కష్టాలనంతమొందించే మత్తుమందు నిద్ర.

పల్లెటూరు మాటుమణగింది. నల్లని చీకటి తెరలు దిశాంచలాలనుండి దిగజారి కావు కమ్మి కప్పుకొన్నాయి. ఆ నీరవ నిశీధినీగర్భంలో స్తబ్ధనిశ్వాల జడత్వం రాజ్యమేలుతూంది. గువ్వగూటి ముందుకూడా నిశ్శబ్దం గూడుకట్టుకొంది. తమోభూతం తల విరియబోసుకొని "తధిగిణతోం" అని గజ్జకట్టి ఆడసాగింది. మిణుగురు తన కాగడా విశ్రాంతికై వెళ్ళింది. కీచురాయి తన సపాఠశాలకు తాళం పెట్టింది. చీమకూడా నిదురించిందేమో? కాని గంగుకు మా కంటిపై రెప్పపడలేదు. గుండె బరుః కొట్టుకొంటూవుంది.



"లా వొక్కింతయు లేదు"

చిత్రకారుడు—టి. ఎస్. ఆర్. రా (ఏలూరు)

పెరటిలోనికి వచ్చింది. ఆకాశం "పిల్లలకోడి" (కృత్తిక) ఆచూకీ కదలా. నల్లని చిగురుమబ్బులు అంతమంతా ఆవరించాయి. ఏదో తెలియని భయం, పాము విషంలా మనస్సులో ప్రాకసాగింది. గంగు యింట్లోకి పోయింది.

తన పెండ్లి పదిరోజులుకూడా లే ఆతని కెందుకింత ఆతురత. తనకు కు ఆతురతే, ఎందుకు రమ్మన్నాడో యే ఒట్టుకూడా పెట్టుకొన్నాడు.

యౌవ్వన ప్రాదుర్భావంలో యువకులు తమ వివేచన శక్తిని కో తారు. ఒక్క తప్పటడుగు చాలు జీవిత అధోగతి పట్టించటానికి, నైతికపతన నాంది పాడటానికి.

తీయని మాటలకు మోసపోయి బ్రతుకు నిప్పులు పోసుకుంటారు. ఈ ప్రే ఫలించి మంచిఫలితాల నివ్వవచ్చు.

ముందు వెనుక లేని ఘోరపరిణామాలను ఊహించవచ్చు.

"రంగయ్య" ఇంటి పెరటిలో వెదురు తడిక కదిలింది. నల్లని ఆకారం బయటకు వచ్చింది. సీతాఫలం చెట్లనీడలో వడివడిగా నడుస్తూ వల్లెదాటింది గంగు. రాగిమానురచ్చ దాటుతూవుంది. నిన్ననే యిక్కడ రాగి మానుకు వేపమానుకు శాస్త్రోక్తంగా పెండ్లి జరిపించారు.

మనుష్యులు నడయాడే అలికిడి ఆలించి పైడిగంట (పక్షి) జంటపక్షిని అదేపనిగా పిలువసాగింది. ఆమె చింతతోపులోకి వచ్చింది. మిణుగురులను మెక్కి మనుష్యులను చూచినపుడు కక్కి ఘూతం నిప్పులను కక్కుతున్నదనే భ్రమను కలుగజేస్తూ గూబ మూలుగుతూవుంది. నిప్పులు చల్లుతూ "లబ లబ" కొట్టుకుంటూ వనిపాపలు "కీచు" మంటూ గుడ్లగూబ భయపెడుతున్నా గంగు లక్ష్యపెట్టలేదు. తలపైకి చెంగు లాక్కొని ముందుకుసాగింది.

మారెమ్మగుడికి తూర్పుగా వల్లకాడు వుంది. దక్షిణంగా పంటకాలువ. దాని గట్టు మీద "కొబ్బరికాలు" కోటగోడలాగవున్నాయి. పడమరగా పంటపొలాలు. ఉత్తరంగా చిట్టడివి వ్యాపించివుంది. పగలే మానిసి మసలని మారుమూల అది. అక్కడ జడముని శ్వగాలు(జడలదయ్యాలు)వుంటారని గ్రామంలో కథలు చెబుతుంటారు.

గంగు గుడిప్రాంగణంలో అడుగుపెట్టింది.

# మారెమ్మ గుడి

ఏదో పొడవైన ఆకారం అస్పష్టంగా తన వైపే వస్తూవుంది. గంగు నరనరాలలో తెలియరాని అజ్ఞాతశక్తి భాగలు గ్రుక్కుతూవుంది.

పాపంలా పేరుకొన్న చీకటి; కాటుక పిరపినట్టున్న కటికచీకటి. కన్నులుకానని కటిక-చీకటి.


ఉక్కుతీగల్లో బిగించినట్టు ఆ కౌగిలిలో తనపక్కటెముకలు నలిగిపోయేవి. విరిగిపోతాయేమో అని అనుమానం కలిగేది. ఊపిరి తిరిగేదికాదు. ఆ వేగములేని దప్పని ...! కౌగిలి. అట్లాకాకుండా తాకీ తాకనట్టు నాజూగ్గా, బెదురూ, అదురూ, తడబడ్తూ యీ చేతులు, తనను కౌగిలిలోకి తీసుకొంటున్నాయి. గంగుకు ఏదో అనుమానం వేసింది. విదలించి వేసింది. గుప్పని సెంటువాసన తలకెక్కింది. అనుమానం సత్యమైంది.

"గంగూ! నేనే. ఎందుకీ భయం?"

అమ్మో! ఆ కంఠం భూకామందు కొడుకు రాఘవులుది.

ఆమె తీవ్ర ఝంఝామారుతపు తాకిడికి ఆలంబనంలేని మాధవీలతలా కంపించి దబ్బగా కూలిపోయింది.

గంగు అతని పాదాలు పెనవేసుకొంది.




ఆవేశంతో గుండె పగిలిపోతుందేమో అని గట్టిగా అదిమిపట్టింది. మాటలు నోటినుండి వెలువడ నిరాకరించాయి.

"మల్లుబావ!"

అతను రాలేదు. కళ్లంలో ఉన్నాడు. ఆమె పారిపోజూచింది. పెటచెంగు అతని చేతికి చిక్కింది. ఆ యువతి యిసుకలో కూలిపోయింది.

కొంతసేపటికి గంగుకు స్మృతికలిగింది. తనమానం మంటకలిసింది. కన్యాత్వం కలుషితమయింది. తినిపారవేసినపులి విస్తరాకులా ఆ ముగుదకన్నెను నేలపాలుచేసి ఆ పశుప్రవృత్తిగల కర్కోటకుడు చీకటిలో ఎప్పుడో జారుకొన్నాడు.

గంగుకు తనశరీరం బరువుగా తోచింది. శిల్పిచే మలచినట్లున్న తన సుందర సుకుమారరూపం తనకే అసహ్యంగా కన్పించసాగింది. చెదరిన చీర సవరించుకొని బధిరాంగన లాగ ఆ చీకటిలో కలిసిపోయింది.

పంటకాలువ గట్టుపై కూర్చుని "ఒరుడు" మోజరయె తి మనొహ్య అని రోదించసాగింది. కాపుల చెరచే చుక్క తూరుపుదిశలో పొడిచింది.

పాశవిక శక్తులు పుడమిపై తమ ప్రళయాట్టహాసం విరమించే దెన్నడో! వేగుజామున గుడిలో పూజారిచెప్పే పూజామంత్రాలు లీలగా విన్పించసాగాయి.

కాకులు "కావుకావు" మని మేలుకొలుపులు పాడసాగాయి. పైరుగాలి కమ్మని సువాసనల్ని పులుముకొని వీవసాగింది. కల్లకపట మెరుగని పల్లెరైతు ఉల్లములా భళ్లున తెల్లవారింది. మల్లన్న ఒళ్లు వలగొట్టినట్లు బద్ధకంగా లేచాడు. కన్నులు కారంచల్లినట్లు మండుతున్నాయి. తల తిరగసాగింది. నా మెక్కినట్లు మత్తుగా వుంది.

"మరపగొట్టె"ల ఉన్నితో నేసిన కంబళి భుజాన వేసుకొని, కిర్రుచెప్పులు తొడుక్కొని, దుపాకి భుజాన తగిలించి, బరిసె ఊతకఱ్ఱగా గ్రామానికి బయులుదేరాడు. పీడకలలా రాత్రి గడిచిపోయింది.

పట్నంలో పెద్దపరీక్షలు వ్రాయటానికి చిన్నరెడ్డి రాఘవులు పెట్టె బెడ్డింగుతో ఎదురుపడ్డాడు. దూరంగా మల్లును చూచి గుండె జల్లుమంటే మరోమార్గంలో తప్పుకొన్నాడు.

"చిన్నబాబుగారూ! పరీక్షలు బాగా రాయండి. మారెమ్మ దయతల్లి స్తే కొమ్ములుతిరిగిన కోరపొట్టేలును కానుగ్గా యిచ్చుకొంటాంలే. తొరలో వచ్చేస్తారుకదా! మా పెళ్ళికి

కాకుండాపోయేరు. మీరే ముందుండి జరిపించాలి. పెళ్ళికొడుగ్గా మీరే నన్ను సింగారించాలి" అని మల్లు అమాయకంగా అన్నాడు.

"సరే మల్లూ! త్వరగా వచ్చేస్తాగా. నాన్నగారు అన్నీ చెప్తారులే. నీపై అయిదకరాల భూమి రిజష్టరు చేయటానికి నాన్న పట్నం వస్తారులే."

"చిన బాబూ! ఒక్క మాట. నా పెళ్ళికి జరీఅంచు కాంచీపురం పట్టుకండువా కొనివ్వాలండి" అని కోరుకొన్నాడు.

"సరే!" అంటూ ముక్తసరిగా జవాబిచ్చి వంచినతల యెత్తకుండా చిన్న భూకామందు సాగిపోయాడు. చినబాబుకు సాయంగా నాగిగాడు "స్టేషను" వెళుతున్నాడు.

మల్లు గ్రామంలో అడుగు పెట్టకముందే గంగు లేదన్నారు. అతడు నిరుత్తరుడై తల పైకెత్తి చూచాడు. కలుక్కుమని గుండెల్లో బరిసె దిగ వేసినట్లు తల్లడిల్లి పోయాడు. గంగు రాత్రినుండి కన్పించటం లేదన్నారు.

మల్లు మారెమ్మ గుడివైపుగా పరుగెత్తాడు. ఎండిపోయి బీటలువారిన పంటకాలువ దగ్గరకు వచ్చాడు. ఇసుకలో నలిగి, వసివాడిన మల్లెపూలసరం కన్పించింది. పూలు తీసి హృదయానికి హత్తుకొన్నాడు. అతడికి అనుమానం బలపడింది. గంగు తనకోసం యిక్కడికి వచ్చింది.

అతడు మరింత ముందుకు వెళ్ళాడు. ధ్వజస్తంభము దగ్గర బలిపీఠంమీద పచ్చని పట్టుగాజులు పదిలంగా పెట్టబడి వున్నాయి. అవి గంగు చేతి గాజులే.

"మల్లుబావా! నన్ను క్షమించవా! క్షమించినాననుబావా?" అని గాజులు పలికినట్లు తోచింది. అతని కన్నులు ధారాపాతంగా వర్షిస్తున్నాయి.

అనుమానం మరింత బలపడింది. దూరంగా యెవరో వస్తున్నారు. వారుకూడా గంగును వెదకటానికే వస్తున్నారు.

బంజరు సాగు చేయించటానికి రెడ్డి తవ్వించిన బావి అక్కడికి దగ్గరగా వుంది. ఏడుమట్లు తవ్వినా తడిలేని బావి అది. ఒకే బండ చెమ్మలేని రాతిగుండును తొలచారు. కాని జల పడలేదు. వట్టి గొడ్డుబావని త్రవ్వటం మానుకున్నారు.

మల్లు అటే వెళుతున్నాడు. బావిలోనికి మల్లు తొంగిచూచాడు. రాతిగుండ్ల మధ్య గంగు.

అంతే "గంగూ!" అని గావుకేక పెట్టాడు. గుండె పగిలి తెల్లవారింది. బావిలోనికి జారిపోయాడు.

"పలుకరాయి" "గంగూ!" అంటూ ఉంది.

ప్రకృతి ఉసూరుమని నిట్టూర్చింది. ★



# చిన్నారి పాప

టి. రామకోటీశ్వరరావు

తల్లిముఖమును చూచు వింత గలదంచో
కళ్ళు నులుముకొనును నేడ్చుఁ, గాటుకను త
నంత తాన ముఖంబున నలముకొనును
చెప్పరాని సంతోషాన చెలఁగి నవ్వు.

తల్లినొసట కుంకుమఁ గాంచి బుల్లి చేతి
తో చెఱిపి, చేతికంటిన, తోప మొదవ
వ్రేలి నోటఁ బెట్టి చిఱునవ్వ బుడుతేడు మ
నకుఁ దెలియని భాషనుఁ బల్కు నలరి యులరి.

పాలు త్రాగుచునుండి జ్ఞాపకమువచ్చి
నట్లు ముఖమెత్తి చూచి తనంత నవ్వి
తల్లి ముద్దాడఁ గేరుచు నల్లిబిల్లి
మాటలాడుచు తలయూచు మంకుఁ జూపు.

ఎట్టి సంతోషమో? దుఃఖ మెట్టిదో? కాఁక
పాలబుగ్గల పసిడిఁ దాప, రతనాలు
వెలుఁగ బోసినవ్వు, జలజదళముపైన
నీటిచుక్కలౌ నేడ్పులో నింపు పాప.

**కవితాకింకిణి**
బహుమతి పొందిన కవిత